## రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకుల మృతి

**వెల్దుర్తి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** మాసాయిపేట మండలం రామాంతాపూర్ గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తండ్రి కొడుకులు బైక్‌వస్తుండగా వెనుక నుండి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో దొంతి మల్లేశం(35) అక్కడికక్కడే మృతి చెందగా, తండ్రి దొంతి బూదయ్య (75)కు తీవ్ర గాయాలవ్వడంతో 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన దొంతి బూదయ్య, కుమారుడు మల్లేశం తండ్రి బూదయ్య ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఆసుపత్రికి బైక్‌పై వెళ్తుండగా రామాంతాపూర్ గ్రామ శివారుకు రాగానే కామారెడ్డి నుండి హైదరాబాద్ వెళ్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో తండ్రి కొడుకులు లారీ కింద పడటంతో కొడుకు మల్లేశం అక్కడికక్కడే మృతి చెందగా, తండ్రి బూదయ్య ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడు మల్లేశంకు భార్య మౌనిక, రెండు సంవత్సరల కూతురు ఉన్నట్లు తెలిపారు. సంఘటన స్థలానికి తూప్రాస్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి చేరుకొని విచారణ చేపట్టారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## తెగిన చెరువు కట్ట.. పంట పొలాల్లోకి వరద నీరు

**పుల్కల్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామ శివారులోని నాగుల చెరువుకట్ట సోమవారం రాత్రికి గండి పడటంతో వరద నీరు రైతులు సాగు చేసుకుంటున్న పంట పొలాల్లోకి చేరుకుంటోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువులోకి భారీగా వరద నీరు చేరుకోవడంతో చెరువు అలుగు పారింది. చెరువు కట్ట తెగిపోవడంతో పంట పొలాల్లోకి నీరు చేరి పంటలను ముంచేశాయి. పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో పంటలు పాడవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

## సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కారుతోపాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ బియ్యం డెలివరీ విషయంలో

## మిల్లర్లు అలసత్వం వీడాలి : జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్10 (ప్రభాతవార్త):** జిల్లాలోని సీఎంఆర్ బియ్యం డెలివరీ విషయంలో మిల్లర్లు అలసత్వం వీడాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని సీఎంఆర్ బియ్యం డెలివరీలో ఆలస్యం చేస్తున్న మిల్లర్లతో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ బియ్యం డెలివరీలో ఆలస్యం చేస్తున్నన్న మిల్లర్లు సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని మిల్లులకు వానాకాలం ధాన్యం 2,68,777 టన్నులుకేటాయించడం జరిగిందని, ఇందుకుగాను మిల్లర్లు అందజేయాల్సిన 1,80,741 టన్నుల బియ్యంకుగాను ఇప్పటివరకు 1,46,858 టన్నులబియ్యం, 81.30 శాతం పూర్తయిందని, ఇంకనూ పూర్తి చేయాల్సిన 33,883 టన్నులను ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉన్నందున త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. యాసంగి సీజన్ 2023-24కి గాను 2,52,013 టన్నుల ధాన్యం కేటాయించడం జరిగిందని, ఇందుకు గాను 1,70,777 టన్నుల బియ్యం రావాల్సి ఉందని, ఇందుకు గాను 54,961 టన్నుల బియ్యం డెలివరి చేశారని, 32.18 శాతం మాత్రమే పూర్తియిందని, మిగితా బియ్యం 1,15,816 టన్నులు గడువులో రికవరీ చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా సౌర సరఫరాల అధికారి సురేష్‌రెడ్డి, జిల్లా మేనేజర్ హరికృష్ణ, జిల్లా రా మిల్లర్స్ అధ్యక్షులు వీరేశం, మిల్లర్లు పాల్గొన్నారు.

## ఖోఖో జిల్లా స్థాయి పోటీలకు చౌటకూరు విద్యార్థులు



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన చౌటకూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**చౌటకూరు, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):** జిల్లాలోని తూప్రాన్‌లోని సెంట్ ఆర్నాల్డ్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన ఖోఖో క్రీడాకారుల ఎంపికలో మండల కేంద్రమైన చౌటకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న 7 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖమ్మంలో జరిగే ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పాఠశాలకు చెందిన 4 బాలికలు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** ఈ నెల 21, 22వ తేదీల్లో రాజన్న సిరిసిల్లజిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులను మంగళవారం మండల కేంద్రమైన మాసాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వంద మంది బాల బాలికలు పాల్గొనగా అందులో 16 మందిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయి పోటీలను పంపిస్తామని సాఫ్ట్‌బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అంజన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను చూపి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోటీల్లో గెలుపొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జహీరాబాద్‌కు బిజెపి ఎంపి డికె అరుణ రాక

**జహీరాబాద్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):** మహబూబ్‌నగర్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ ఎంపి డీకే అరుణ బుధవారం జహీరాబాద్ పట్టణానికి వస్తున్నట్లు రైతు హక్కుల సాధన సమితి కన్వీనర్ పి వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల రైతుల భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూ ప్రక్షాళన సందర్భంగా ధరణి పోర్టల్‌లో రైతుల భూములను వక్ఫ్‌బోర్డు భూములుగా మార్చేశారని, అందుకు వ్యతిరేకంగా రైతులు కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా ఫలితం దక్కకపోవడంతో రైతులకు మద్దతుగా నిలిచేందుకు జహీరాబాద్ పట్టణానికి వస్తున్నారన్నారు. పట్టణంలో కుమార్ హోటల్ వద్ద నిర్వహించే కార్యక్రమానికి నియోజకవర్గ రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వినతి చేశారు.

# పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్వేశ్వర్లు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** స్వచ్ఛమైన నీరు, ఆరోగ్యకరమైన వాతావరణం దేశ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్వేశ్వర్లు తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సహకారంతో మహిళా అభివృద్ధి సొసైటి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతపై డీఆర్‌డీవో, మెప్మా మహిళా సంఘాలకు, ఏంపీఎం, డీపీఎంలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత, శారీరక, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేయడంలో డీఆర్‌డీఏ, మెప్మా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. పారిశుద్యం, పచ్ఛధనం, ఆరోగ్యం సమపాళ్లలో అందినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. పౌరులు త్రాగడానికి స్వచ్ఛమైన నీరు ఉండేలా, వారి పరిశుభ్రతకు చైతన్యవంతులు కావాలని, ఇది వారి జీవితకాలాన్ని బాగుచేస్తుందని వివరించారు. పారిశుధ్యం అనేది కొన్ని రకాల కాలుష్యం, అనారోగ్య వాతావరణాల వల్ల వచ్చే వ్యాధులను నివారించడానికి తనను తాను, పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవడాన్ని సూచిస్తుందని తెలిపారు. అంతకుముందు సురక్షితమైన తాగునీరు, పారిశుధ్యానికి ప్రధాన అవరోధాలు ఆర్థిక వనరులు ఈ అవరోధాలను ఎదుర్కోవడానికి, పరిష్కరించడానికి నీరు, పారిశుధ్య రుణాలను అందజేయడం, నీటి వసతులు, మరుగుదొడ్డి సమస్యలు పరిష్కారం కోసం ఆర్థిక వనరులు సమకూర్చుకోవానికి, నిపుణుల సేవలు అందించడానికి చిన్న సరళమైన రుణాలు సులభంగా తిరిగి చెల్లించేలా చేయడంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మహిళా అభివృద్ధి సొసైటీ హైదాబాద్ బ్రహ్మచారి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మెప్మా పీడీ ఇందిర, డిప్యూటీ డీఎంహెచ్‌వవో నవీన్, ఏపీడీ సరస్వతి, భూగర్భజల శాఖ అధికారి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్‌యాప్స్‌తో వ్యవసాయ రంగంలో విప్లవం

### జిల్లా వ్యవసాయాధికారి గోవింద్



డిజిటల్ యాప్స్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** డిజిటల్ యాప్స్‌తో వ్యవసాయ రంగంలో విప్లవం సంతరించుకుంటుందని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో డిజిటల్ యాప్, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ వ్యవసాయ కోర్సులను క్యాబీ బయో ప్రొటెక్షన్ పోర్టల్, ప్లాంట్ వైస్ ప్లస్మాలెడ్జ్ బ్యాంక్, క్రాప్ స్ప్రేయర్ వంటి యాప్‌లకు సంబంధిత పోస్టర్లను జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత అందింపుచ్చుకున్నప్పుడే వ్యవసాయ రంగంలో అధిక లాభాలు సాధించవచ్చని, ఆధునిక సాంకేతిక వల్ల రైతు శ్రమ, సమయం ఆదా అవుతుందన్నారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండర్ బయోసైన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి డిజిటల్ యాప్, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ వ్యవసాయ కోర్సులను క్యాబీ బయో ప్రొటెక్షన్ పోర్టల్, ప్లాంట్ వైస్ నాలెడ్జ్ బ్యాంక్, క్రాప్ స్ప్రేయర్ వంటి యాప్‌లు వ్యవసాయ రంగంలోని అధునాతక సాంకేతికపరిజ్ఞానాన్ని ముఖ్యంగా యువ రైతులు, విద్యావంతులైన రైతులు ఉపయోగించుకున్నట్లయితే వ్యవసాయ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. రైతులు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ద్వారా డిజిటల్ యాప్స్‌న్ డౌన్‌లోడ్ చేసుకొని వాడుకున్నట్లయితే రోజువారి వ్యవసాయ కార్యక్రమాలలో నూతన పరిజ్ఞానంతో చీడపీడలను అరికట్టవచ్చని అన్నారు. ఈ డిజిటల్ యాప్స్ అన్ని వ్యవసాయ విస్తరణ విభాగంలో పనిచేసే అధికారులకు, యువ రైతులకు, విద్యావంతులైన రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారులు రాజ్ నారాయణ, సోమలింగారెడ్డి, హర్ష, దేశి కోఆర్డినేటర్ శ్రీ అమరేష్‌కుమార్, సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయోసైన్స్ ఇంటర్నేషనల్ దక్షిణాసియి కోఆర్డినేటర్ మధు మంజరి తదితరులు పాల్గొన్నారు.



శిశురక్ష ఆసుపత్రి ల్యాబ్‌ను సీజ్ చేస్తున్న డిఎంహెచ్ఓ గాయత్రి దేవి

## ఆసుపత్రులను పరిశీలించిన డిఎంహెచ్ఓ గాయత్రిదేవి

### -శిశురక్ష ఆసుపత్రి ల్యాబ్ సీజ్

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):** పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గాయత్రిదేవి పరిశీలించారు. పట్టణంలోని బైపాస్‌రోడ్డులోని శిశురక్ష ఆసుపత్రిని సందర్శించి పరిశీలించగా రిసెప్షన్ వద్ద డాక్టర్ల వివరాలు కాని, వైద్యానికి వసూలు చేసే ధరల పట్టిక లేకపోవడంతో డిఎంహెచ్ఓ అసహనం వ్యక్తం చేశారు. ల్యాబ్‌లో రాపిడ్‌కార్డ్ పరీక్షలో డెంగ్యూ జ్వరం పాజిటివ్ వచ్చిన అది నిర్ధారణ చేయకుండా సెకండ్ శాంపిల్ ఎలిసా టెస్ట్‌కు తెలంగణ డయాగ్నస్టిక్స్‌కు లేదా ఇతర దయాగ్నస్టిక్‌కు పంపించి అక్కడ ఎలిసా పరీక్షలో పాజిటివ్ వచ్చిన అప్పుడు డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ చేయవలెను కాని ఆసుపత్రి వారు రెండవ సారి శాంపుల్ ఎలిసా పరీక్షకు భయబ్రాంతులకు గురి చేయుచున్నందున ల్యాబ్‌ను సీజ్ చేసినట్లు గాయత్రి దేవి పేర్కొన్నారు. సంగారెడ్డి చౌరస్తాలోని చరిత ఆసుపత్రిని సందర్శించగా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా లేకపోవడంతో పాటు బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సరిగ్గా మెయింటైన్ చేయకపోవడం, ఆసుపత్రిలో సరైన ఫైర్ సేఫ్టీ సిస్టం లేకపోవడం ల్యాబ్ లో రికార్డులు సరిగ్గా లేకపోవడంతో ల్యాబ్‌ను సీజ్ చేసినట్లు, ఆయా ఆసుపత్రులు నోటీసులు జారీ చేసినట్లు గాయత్రి దేవి వివరించారు. జిల్లాలోని ప్రతి ఆసుపత్రులు, ల్యాబ్ నిర్వాహకులు గాయత్రి దేవి పలు సూచనలు చేశారు. ఆసుపత్రుల్లో రోగులకు ఇస్తున్న సర్వీసులు, వాటికి తీసుకునే రుసుములు, ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల వివరాలను రిసెప్షన్‌లో ప్రదర్శించాలన్నారు.

## వేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

**హుస్నాబాద్, సెప్టెంబరు 10,(ప్రభాతవార్త) :** పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి వ్యాపారస్తుడు తణుకు ఆంజనేయులు తండ్రి భద్రయ్య నిర్మాణానికి రూ.1,50,116 విరాళం అందిస్తామని ప్రకటించారు. ఈనేపథ్యంలో మంగళవారం వారి కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే

## పంచాయతీ కార్యదర్శులదే ప్రముఖ పాత్ర : ఎమ్మెల్యే

**బెజ్జంకి, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త) :** ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయతీ కార్యదర్శులదే ప్రముఖ పాత్ర అని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఇటీవల కురిసిన వర్షాల వలన కలిగిన నష్టాలపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా రోడ్లు కోతలకు గురికావడమే కాకుండా రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయన్నారు. వర్షాల మూలంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఇబ్బంది ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె.ప్రవీణ్, తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి,ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

# గంజాయిని తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

**జహీరాబాద్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):** అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో అక్రమార్కులు చిక్కుకున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి మాట్లాడుతూ 140 కిలోల ఎండు గంజాయిని ఒడిస్సా నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా సోమవారం రాత్రి చిరాగ్‌పల్లి ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సిబ్బందితో ఆనంద్ దాబా ముందు జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా మహీంద్ర బొలేరో వాహనంలో తరలుతున్న ఎండు గంజాయిని పట్టుకున్నారు.

గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు లఖన్ (29), సిద్ధిరామ్(28)లను అదుపులోకి తీసుకుని వాహనాన్ని, రెండు సెల్ ఫోన్‌లు, 4 సిమ్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. కర్ణాటకలోని బాల్కికి చెందిన మల్లు గొండ నిషేధిత గంజాయిని ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి నుంచి రాహుల్ నుంచి ఎండుగంజాయిని సేకరించి బాల్కికి చెందిన లఖన్, సిద్ధిరామ్, సునీల్, కిరణ్, మల్లేశ్ నాయక్‌ల సహకారంతో కర్ణాటకకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమంగా కర్ణాటకకు చేరుకున్న గంజాయిని మహారాష్ట్రలోని ముంబాయి, పూణే, లాతూర్ తదితర ప్రాంతాల్లో అధిక ధరలకు అమ్ము కుంటూ అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయిని పట్టుకున్న పోలీసులను ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

సమావేశంలో డిఎస్‌పి రామోహ్మన్‌రెడ్డి, టౌన్ సిఐ శివలింగం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కృష్ణ, ఇన్‌స్పెక్టర్లు రమేష్, మల్లేష్, రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్, మాణిక్‌రెడ్డి, ఎఎస్ఐ, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.





వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి, పక్కన పోలీసుల స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయి



సమావేశంలో మాట్లాడుతున్న సిపి అనురాధ

## మహిళలు, పిల్లల రక్షణకు పెద్ద పీట వేయాలి

### సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** షీటీమ్, భరోసా, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల, పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సీపీ డా॥ అనురాధ ఆదేశించారు. సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, భద్రతపై అవగాహన కార్యక్రమంలు నిర్వహించాలన్నారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘీక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నార. కోమటిచెరువు, పాండవుల చెరువు, అక్సిజన్ పార్కు, రాజీవ్ పార్క్, అర్బన్, పార్కు, బస్టాండ్ల వద్ద, పాఠశాలలు, కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో మహిళా స్టేషన్ సీఐ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్ల షీటీమ్, భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఉన్న ఇళ్లు కూల్చివేత

### పలుచోట్ల అడ్డుకున్న వ్యాపారులు, యజమానులు



హుస్నాబాద్‌లో కూల్చివేస్తున్న ఇళ్లు

**హుస్నాబాద్, సెప్టెంబరు 10,(ప్రభాతవార్త):** ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణపనుల్లో భాగంగా రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇళ్లు కూల్చివేయాలని అధికారులు కొద్ది రోజుల క్రితమే అందరికి నోటీసులు అందించినా ఏ ఒక్కరూ కూల్చకపోవడంతో మంగళవారం జాతీయ రహదారి అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా పట్టణంలోని అణభేరి విగ్రహం వద్ద నుండి రోడ్లకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చివేసే పనులు ప్రారంభించడంతో పలువురు వ్యాపారస్థులు, ఇళ్ల యజమానులు ఇప్పటివరకు మాకు ఎలాంటి నోటీసులు అందిచకుండా ఎలా కూల్చి వేస్తారని అధికారులతో వాగ్వాదానికి దిగడంతో సంబందిత అధికారులు పోలీస్ బందోబస్త్ తీసుకుని వారి పనులు వారు కనిచ్చేశారు.ఈ జాతీయ రహదారి విషయంలో జరుగుతన్న ఆలసత్వం పట్ల గత కొద్ది రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి పదిహేను రోజుల్లో పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి పనులు పూర్తి చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే.జాతీయ రహదారుల్లో భాగంగా కూల్చి వేస్తున్న ఇండ్లను స్థానిక తహసీల్దార్ రవిందర్‌రెడ్డి ఎస్ఐ తోట మహేష్‌తో కలసి పరిశీలించారు.

## దాచారం పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త) :** బెజ్జంకి మండలం దాచారం గ్రామ పంచాయతీ కార్యదర్శిపై కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ మానవ హక్కుల సంస్థ జిల్లా కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిసిఆర్ సంస్థ జిల్లా అధ్యక్షులు గుండ్ల శివ మాట్లాడుతూ దాచారం గ్రామానికి చెందిన సంపత్ ఫిర్యాదుతో గతంలో ఆర్‌టిఐ చట్టం ప్రకారం దాచరం గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ నిర్వహించమని లక్షల్లో అవినీతి వెలికి తీసామన్నా కక్షతో ఫిర్యాదిదారుడు సంపత్‌ను పంచాయతీ కార్యదర్శి బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులను సంపత్ ఇంటింటికి పంపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.ఈ విషయంపై దాచారం పంచాయతీ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్‌కు, ఎంపివోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే బెజ్జంకి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బాధితుడు సంపత్ తదితరులు ఉన్నారు.

## స్నేహితుడిని చంపిన ముగ్గురిపై కేసు నమోదు

**పుల్కల్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):** తాగిన మైకంలో స్నేహితుడిని చంపిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం...మండల పరిధిలోని ముదిమాణిక్యం తండాకు చెందిన హనుమాన్‌దాస్ ముదిమాణిక్యం గ్రామానికి చెందిన అనిల్, దుర్గప్రసాద్, పత్తులు సోమవారం సాయంత్రం 6గంటల ప్రాంతంలో మద్యం తాగేందుకు పుల్కల్‌కు తీసుకెళ్లారు. తాగిన మైకంలో హనుమాన్‌దాస్‌పై గుర్తు తెలియని ఆయుధంతో దాడిచేసి హతమార్చారన్నారు. హనుమాన్‌దాస్‌ను హతమార్చిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ వివరించారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**పాపన్నపేట, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):** కరెంటు షాక్‌తో గాయాలకు గురైన ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొడిచన్‌పల్లిలో సోమవారం రాత్రికి చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన నార్లపల్లి ప్రభు (27) గత నెల 25న తన పొలం వద్ద స్టాటర్ రిపేరు చేసుకుంటుండగా కరెంట్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడన్నారు. గాయాలకు గురైన సమయం సాయంత్రం కావడంతో అటుగా ఎవరూ రాకపోవడంతో రాత్రంతా ఒంటరిగా ఉండిపోయాడన్నారు. 26న ఉదయం అటుగా వెళ్లిన వారు ప్రభు గాయాలకు గురైనట్లు గ్రహించి గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ సోమవారం రాత్రికి మృతి చెందాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఒక్కగానొక్క కొడుకు కరెంట్ షాట్‌తో మృతి చెందడంతో ఆ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది.



ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

## భూమి, భుక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సమావేశంలో ఎఓ అబ్దుల్ రహమాన్, బిసి వెల్ఫర్ సూపరింటెండెంట్ నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి



మామిడ్యాలలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి తదితరులు

**ములుగు, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** భూస్వామ్య దోపిడీ వ్యవస్థపై సమరశంఖం పూరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదూరు భూపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ములుగు మండల పరిధిలోని మామిడ్యాల ఆర్అండ్ఆర్ కాలనీలో రజక సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులతో కలిసి భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాల్‌నర్సయ్య, నవీన్, నగేష్, మధు, మల్లయ్య, శ్రీధర్, పాండు, బాబు, కర్ణాకర్, గణేష్, రజనీకాంత్, నగేష్ పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మర్కుక్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను పాపోల్ల రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మర్కుక్ రజక సంఘం అధ్యక్షుడు కర్రోళ్ల కరుణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, లింగ సత్యనారాయణ, రజక సంఘం సభ్యులు కర్రోళ్ల నవీన్, నర్సింలు, మల్లేశం, బాలరాజు, బాబు, చింటు, వంశీ, యువన్ తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్ పట్టణంలో...**



గజ్వేల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని చాటిచెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ అని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, పీడిత, అనగారిన వర్గాల కోసం అగ్రవర్ణాలతో పోరాటం చేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ కాగా, ఆమె పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, రజక సంఘం నేతలు శ్రీధర్, రాజయ్య, ఏఎంసి డైరెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములుగౌడ్, నేతలు లక్ష్మారెడ్డి, జహీర్, రామచంద్రారెడ్డి, బలరాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త):** నర్సాపూర్ పట్టణంలోని రజక వాడలో మంగళవారం ధీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.ఆంజనేయులుగౌడ్ అధ్వర్యంలో రజక సంఘం నాయకుల అధ్వర్యంలోనిర్వహించగా బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి,ఆంజనేయులుగౌడ్, గొల్ల శ్రీనివాస్‌వాస్‌యాదవ్‌లతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చాకలి ఐలమ్మ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈమేరకు భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసిన ధీరవనిత అన్నారు.తెలంగాణా ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమేచేసిన సేవలను వారు కొనియాడారు. ఈసందర్భంగా ధీరవనితి చాకలి ఐలమ్మ వర్ధంతిని నర్సాపూర్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.ఆంజనేయులుగౌడ్, బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి,ఆంజనేయులుగౌడ్, గొల్ల శ్రీనివాస్‌వాస్‌యాదవ్ లతో పాటు స్థానిక రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# భక్తుల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించాలి

### కంచి పరమాచార్య శ్రీవిజయేంద్ర సరస్వతి



శ్రీవిజయేంద్ర సరస్వతి స్వామిని సత్కరిస్తున్న చంద్రశేఖరశర్మ సిద్ధాంతి

**వర్గల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్ర నిర్వహణ అద్భుతంగా ఉందని, భక్తులకు మరింత సేవలు విస్తృతం చేసి ఆధ్యాత్మిక భావన పెంపొందించాలని కంచి పరమాచార్య శ్రీవిజయేంద్ర సరస్వతి స్వామీజీ ఉద్బోధించారు. చాతుర్మాస్య దీక్షలో ఉన్న కంచి పీఠాధిపతి శ్రీవిజయేంద్ర సరస్వతిస్వామి వారిని మంగళవారం క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో భాగంగా భక్తి భావన పెంపొందించి వారి ఆనందమయ జీవితానికి దోహదపడాలని ఆకాంక్షించారు. దైవభక్తి, వేదవిద్యను ప్రపంచవ్యాప్తం చేస్తూ భక్తులను సన్మార్గంలో నడిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీవిద్యాధరి క్షేత్రం, శ్రీచంద్రమౌళీశ్వర ఆలయం, శ్రీశారద స్మార్త వేద విద్యాలయం నిర్వహణ, ప్రతీరో గోడ నిర్మాణంతోపాటు ఆలయం వద్ద చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను కంచి స్వామి వారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్వామి వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ సిద్ధాంతి చంద్రశేఖరశర్మపై పరమేశ్వరుడి అనుగ్రహం, అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అలాగే దినదినాభివృద్ధి చెందుతున్న మర్పడ్గ శ్రీ సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో అడుగిడాలని, అమ్మవారికి స్వర్ణ కిరీట ధారణ చేయాలని కంచి స్వామి వారిని ఆలయ చైర్మన్ బ్రహ్మశ్రీ డాక్టర్ హరినాథశర్మ ఆహ్వానించారు. దీంతో స్వామివారు సానుకూలంగా స్పందించినట్లు సిద్ధాంతి చంద్రశేఖరశర్మ, డాక్టర్ హరినాథశర్మ స్పష్టం చేశారు. మొదటగా శ్రీవిద్యాధరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిద్ధాంతి చంద్రశేఖరశర్మ కంచి స్వామి పరమాచార్యను ఘనంగా సత్కరించారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## 'స్వచ్ఛత హి సేవా'ను విజయవంతం చేయాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** ఈనెల 17 నుండి వచ్చేనెల 2వ తేదీ వరకు నిర్వహించబోయే స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పట్టణంలోని వార్డు ఆఫీసర్లు,మెప్మా రిసోర్స్ పర్సన్‌లతో పాటు పట్టణ ప్రజలందూ పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబోయే కార్యక్రమంపై అధికారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రతీ పాఠశాలల్లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని, వారికి తడి, పొడిచెత్త విభజన,ప్లాస్టిక్ నిషేదం, స్వచ్ఛదనం, పచ్చదనం, చెత్త నుండి కొత్త వస్తూల తయారీ, పబ్లిక్ ప్రదేశాలల్లో శుభ్రపరచడం, మార్కెట్‌లు, దేవాలయాలు, చెరువుల ముందు శుభ్రపరచడం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరీక్షలు, ఇన్సూరెన్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్,సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం,వన మహోత్సవ సూపర్‌వైజర్ జాలిగం శంకర్,పర్యావరణ అధికారి రవికుమార్, మెప్మా సిఈవో రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలు క్షేమం

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



పోషణమాసం వేడుకల దృశ్యం

**హుస్నాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం జాతీయ పోషణమాసం సందర్భంగా ఐసిటిఎస్ ఆధ్వర్యంలో రిటైడ్ ఉద్యోగుల భవనంలో మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పై ఆశా కార్యకర్తలతో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక ఆహార లోపాన్ని ఎక్కువగా పిల్లలు, గర్భిణీలు, బాలింతలలో ఎక్కువ చూస్తుంటామని దీనిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పోషణమాస కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.ఈ పౌష్టికాహారం గురించి పౌష్టికాహారం తీసుకోకుంటే జరిగే అనర్థాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు.పిల్లలు,బాలింతలు,గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలనేదే ప్రభుత్వ ధ్యేయం అని,అందుకే అంగన్ వాడీ కేంద్రాల ద్వార ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటుచేయడంతో పాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత,వాల సుప్రజనవీన్‌రావు,బొజ్జ హరీష్, సిడిపివో జయశ్రీ,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కూల్చివేత కొద్ది రోజులు ఆపండి : రవీందర్‌గౌడ్



మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త :** పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో రోడ్లకు అడ్డుగా ఉన్న బిల్డింగ్‌ల కూల్చివేతను అధికారులు కొద్దిరోజులు ఆపాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ విస్తరణ పనుల్లో తొలగిస్తున్న రోడ్లపై ఉండే బిల్డింగ్‌లలో చిన్న,సన్నకారు వ్యాపారులు వ్యాపారాలు చేసుకుంటున్నారని పండగల ముందే వారికి కొంత మేరకు లాభాలు వచ్చే అవకాశం ఉంటుందని ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకుని కొద్ది రోజులు వారికి అవకాశం ఇవ్వాలన్నారు.ఈ క్యాక్రమంలో పార్టీ నాయకులు ఎలగందుల శంకర్,వేల్పుల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణ పనులను పరిశీలించిన అధికారి

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** వక్ఫ్ భూమిని కాపడాలంటూ సిద్దిపేట తంజీమ్ ముస్లిం మత పెద్దలు గతంలో మున్సిపల్ అధికారులకు ఇటీవల తహశీల్దార్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు సర్వే నంబర్ 471లో అక్రమంగా జరుగుతున్న నిర్మాణ పనులను మత పెద్దలతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారి నస్రీన్‌భాను మంగళవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణ పనుల అనుతులపై ఆరా తీశారు. అనుమతులు లేవని నిర్వహకులు తెలపడంతో పనులు నిలిపి వేయాలని ఆదేశించారు. గతంలో ముస్లిం పెద్దలు ఇచ్చిన ఫిర్యాదుపై మొత్తం వక్ఫ్ భూమిని పరిశీలించారు. ఆమె వెంట తంజీమ్ మత పెద్దలు తదితరులు ఉన్నారు.



వక్ఫ్ భూములను పరిశీలిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి



టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

## పార్టీని మరింత బలోపేతం చేయండి

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** టిపిసిసి నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సిద్దిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, నాయకులు నరుకుల శివప్ప మంగళవారం హైదారాబాద్‌లో కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై మహేష్‌కుమార్‌గౌడ్ ఆరా తీసినట్లు నరకుల శివప్ప తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు తాడూరి శ్రీనివాస్‌గౌడ్, చందిరెడ్డి తిరుపతిరెడ్డి, వంగరి నాగరాజు తదితరులు ఉన్నారు.

## సభ్యత్వ నమోదులో మండలాన్ని ఆదర్శంగా నిలుపుతాం

### -బిజెపి మండల అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి



వేలూరులో బిజెపి సభ్యత్వ నమోదు చేస్తున్న బిజెపి నాయకులు

**వర్గల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వర్గల్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం వేలూరు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదుకు గ్రామాల్లోని యువత, నిరుద్యోగులు, మహిళలు, రైతుల నుంచి ఊహించని విధంగా స్పందన వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బూత్ నుండి 300 సభ్యత్వాలు స్వీకరిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్ గౌడ్, సభ్యత్వ నమోదు కన్వీనర్ తిరుపతిరెడ్డి, కో-కన్వీనర్లు నాగరాజుగౌడ్, రవీందర్‌గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు శివరాములుగౌడ్, దండు భాస్కర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నర్సింలుగౌడ్, ఎలేందర్, బాలు, అశోక్ పాల్గొన్నారు.

## ఆయాచితం నటేశ్వరశర్మ మృతి సాహితీ లోకానికి తీరనిలోటు

### -యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి

**వర్గల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** ప్రముఖ పండితులు డాక్టర్ ఆయాచితం నటేశ్వరశర్మ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటని వర్గల్ క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ముఖ్యంగా వర్గల్ క్షేత్రంలో ఎంతో అనుబంధం కలిగిన ఆయన అవధాన భారతి పురస్కారం అందుకున్నట్లు గుర్తు చేశారు. సంస్కృతాంధ్ర విద్వత్కవిగా ప్రసిద్ధికెక్కిన ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దాశరథి కృష్ణమాచార్య పురస్కారంతో సత్కరించినట్లు తెలిపారు. కామారెడ్డి ప్రాంతానికి చెందిన ఆయన సాంస్కృత ఆంధ్ర ప్రధానాచార్యులుగా సుపరిచితుడు కాగా, కవి, రచయిత, అష్టావధానిగా ప్రసిద్ధికెక్కినట్లు చెప్పారు. కవిరత్న అవధాన శిరోమణిగా తదితర ఎన్నో బిరుదులు అందుకోగా, శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాల నుండి వ్యాకరణ శిరోమణి పురస్కారం అందుకున్నట్లు పేర్కొన్నారు. సంస్కృత ఆంధ్ర భాషలలో వందలాది రచనలు చేసిన ఆయన ప్రకృత విద్యా పరిషత్ ఓరియంటల్ కళాశాలలో ఉపన్యాసకునిగా, అక్కడే ప్రధానాచార్యులుగా పనిచేసినట్లు గుర్తుచేశారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ ప్రాచ్యభాష పీఠాధిపతిగా సేవలందించిన ఆయన వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దగా, నటేశ్వరశర్మ అందించిన సేవలు ఉమ్మడి రాష్ట్రాల సాహితీ ప్రియులకు ఎప్పుడూ గుర్తుండిపోతాయని వివరించారు.

## అన్నదానం మహాదానం : నాయిని యాదగిరి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** అన్నదానం మహాదానం అని పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఆర్యవైశ్య నాయకుడు గంగిశెట్టి పవన్ కుమారుడు వచన్ పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయిని యాదగిరి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో ముందు వరుసలో ఆర్యవైశ్యులు ఉంటారని, ప్రతి మంగళవారం పులిహోర పంపిణీ చేయడం గొప్ప విషయమని అన్నారు. తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా గంగిశెట్టి పవన్ పులిహోర పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకుగా చూశాయని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, మహాసభ సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్యాల భద్రయ్య, ఆర్యవైశ్యులు నోముల మహేందర్, బెల్దె సంతోష్, మహంకాళి ప్రసాద్, వెంకటేశం, లక్ష్మణ్, గంగిశెట్టి పవన్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించాలి

**నంగునూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** కులమత బేధాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను నిర్వాహకులు నిర్వహించాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని నంగునూర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. వినాయక నిమజ్జనం సందర్భంగా డిజే వినియోగిం చొద్దన్నారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనొద్దన్నారు. కార్యక్రమంలో రాజగోపాల్‌పేట ఎస్ఐ ఎం.డి. ఆసిఫ్,హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుళ్లు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్త బృందానికి సన్మానం

**వర్గల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలో మట్టి వినాయకున్ని ప్రతిష్టించిన హనుమాన్ భక్త బృందంను మంగళవారం రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ మట్టి గణపతులను ప్రతిష్టించాలని గత రెండు దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని నెంటూర్ హనుమాన్ భక్త బృందం నాలుగు సంవత్సరాలుగా మట్టి వినాయకున్ని ప్రతిష్టించడం జరుగుతుందని, ఇందులో భాగంగా వారిని సన్మానించినట్లు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : జీవన్‌రెడ్డి

**కోహెడ , సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని వింజపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది అన్నాడి దినేష్‌రెడ్డి తెలుసుకున్నారు. మంగళవారం పాఠశాలలో విద్యా వలంటరీని నియమించేందుకు తన వంతు సహకారంగా ఆర్థిక చేయూతనిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం గత కొద్దేళ్లుగా తన మిత్రులతో కలసి కృషి చేస్తున్నామన్నారు.గతంలో సైతం విద్యావాలంటరీని నియమించిన విషయాన్ని గుర్తు చేశారు.అంతేకాకుండా విద్యార్థులను ఆకర్షించే విధంగా పలు కార్యక్రమాలు సైతం చేసినట్లు చెప్పారు.పాఠశాలలో విద్యార్థుల చదువు కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న జీవన్‌రెడ్డిని గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ (దూర విద్య)ద్వార బిఏ,బికాం, బిఎస్సి కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు గడువు ఈనెల 30వ తేదీవరకు పొడిగించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ పూర్తయిన విద్యార్థులతో పాటు చదువుకోవాలనే ఆసక్తిగల విద్యార్థులు 2024,25 విద్యా- సంవత్సరంలో ఓపెన్ డిగ్రీలో చేరేందుకు ఇది చివరి అవకాశం అన్నారు. కళాశాలలో చదువుకోవాలని ఉత్సాహం ఉన్న విద్యార్థులు పూర్తి వివరాల కోసం 7989396263 నంబర్‌కుకు సంప్రదించాలన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**కొమురవెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో హై స్కూల్‌కు రసులాబాద్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ మంగళవారం వాలీబాల్ పోల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు.కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, పిఈటీ నరసింహులు, వాలీబాల్ క్రీడాకారులు రజనీకాంత్, మణిదీప్‌రెడ్డి, ప్రవీణ్, సందీప్, ప్రశాంత్, శ్రీకాంత్, రజిని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి చేనులను పరిశీలించిన ఏఈవో

**నంగునూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం ఏఈవో చైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఎంతో వరి పంట నష్టపోయిందో ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలించినట్లు తెలిపారు. నష్టపోయిన పంట పొలాల వివరాలను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు వేల్పుల ఐలయ్య, కాగిత రాములు, పంగ రవి, సుందు నర్సింలు, వర్దోలు రమేష్, నెల్లుట్ల సత్యం తదితరులు ఉన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

**నర్సాపూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ఎయిడ్స్ హెచ్ఐవిలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషచారి అన్నారు. మంగళవారం జూనియర్‌కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్, మెదక్ టిఎస్‌జీవో స్కోప్ అధ్వర్యంలో హెచ్ఐవి. ఎయిడ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో ఐసిటిసి కౌన్సిలర్, మెదక్ టిఎన్‌జీవో స్కోప్ ప్రతినిధులు 80 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా వస్తుంది? తీసుకోవల్సిన జాగ్రత్త లపై వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ ధనశ్రీ, మెదక్ టిఎన్‌జీవో స్కోప్ ప్రతినిధి, ఆశవర్కర్ ఉమారాణి పాల్గొన్నారు.

## బాలికలను, మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు : సిఐ

**దుబ్బాక, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** బాలికలను, మహిళలను వేధిస్తే చర్యలు తప్పవని సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బాలికల, మహిళల రక్షణ చట్టాలు,సైబర్ నేరాలు.సామాజిక మాధ్యమాల అతి వాడకం వలన కలిగే అనర్థాలు, షీటీమ్స్ నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. బాలికల, మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక నూతన చట్టాలు తీసుకొచ్చాయన్నారు. ప్రతి విద్యార్థి ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థినిలు ఎక్కడైన ఇబ్బందులకు గురైతే వెంటనే షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేశభక్తి పాటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి స్వాతి, ఉపాధ్యాయులు నిషా,నాగరాణి, చంద్రకళ, రేఖ, యశోద, కృష్ణవేణి పాల్గొన్నారు.

## పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలి

**దుబ్బాక, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బల్వంతపూర్ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూం ఇళ్లలో అనర్హులే ఉంటున్నారని మంగళవారం పలువురు గ్రామస్తులు తహశీల్దార్, ఎంపిడిఓకు వినతి పత్రాలు అందజేశారు. జాగ భూములు, ఆస్తిపాస్తులు ఉన్న వారే డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో అక్రమంగా చొరబడి రెండు యేండ్లుగా ఉంటున్నారని తెలిపారు. ఈనెల 13లోగా వారిని ఖాళీ చేయాలని గ్రామస్తులమంత కలిసి చెప్పిట్లు తెలిపారు. గ్రామంలో గూడు లేని అసలైన నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు బొద్దు సత్తయ్య, పడిగే యాదయ్య, జంగిటి సత్యనారాయణ, జంగిటి యాదగిరి, రవీందర్, కొంగర స్వామి, విద్యాసాగర్, ఎం.డి.నజీర్, సిహెచ్.రమేష్, రెడ్డబోయిన భాను,చెప్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కొమురవెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** జర్నలిస్టుల మండల కార్యవర్గాన్ని మంగళవారం కొమురవెల్లిలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంబడిపల్లి నాగరాజు, గౌరవాధ్యక్షులుగా శీలం చందు,తుంగ పవన్, జిల్లా అజయ్, మంకాల నగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కాపర్తి మల్లికార్జున్, మాచర్ల విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా దుద్దెడ నర్సింహులు, కోశాధికారిగా తాళ్లపల్లి రాజు, కార్యదర్శులుగా ముత్యం విజయ్‌కుమార్, తిప్పారం కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా చింతల గణేష్, రవీందర్‌రెడ్డి, అంబడిపల్లి ఈశ్వర్, కొయ్యడ నరేష్, బుడిగే నర్సింహులు, సిలివేరు నవీన్‌కుమార్, నరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంకి కనకయ్య, జైన నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని మాజీ ఎంపిటిసి బాల మల్లేశంగౌడ్, మాజీ ఉప సర్పంచ్ పంజా రాజులు అన్నారు. మంగళవారం ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కనకరాజు, ఉపాధ్యక్షులు నాగరాజు, కోశాధికారి పర్శరాములు, కార్యదర్శి స్వామి, గ్రామస్తులు యాదవరెడ్డి, నరసయ్య, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న చైర్మన్ గిరిధర్‌రెడ్డి

## టిపిసిసి అధ్యక్షుడిని సన్మానించిన చైర్మన్

**జహీరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మంగళవారం రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో కలుసుకున్నారు. మహేష్ కుమార్‌గౌడ్‌ను గిరిధర్‌రెడ్డి శాలువాతో సత్కరించి పులబొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని చైర్మన్ గిరిధర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## వినయ్‌పాటిల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేత



వినయపాటిల్‌కు హైదరాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ ఉత్తమ అవార్డును అందచేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రెడ్‌క్రాస్ సొసైటీ నుంచి ఉపాధ్యాయురాలు వినయపాటిల్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నారాయణగూడలోని ఆర్‌బివిఆర్‌ఆర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల(రెడ్డికాలేజ్) నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వినయపాటిల్‌కు ఎమ్మెల్సీ ఏవిఎన్‌రెడ్డి, తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ బుర్ర వెంకటేశం శాలువాతో సత్కరించి అవార్డును అందచేశారు. కార్యక్రమంలో సెమినా మిస్‌ఇండియా 2024 సూర్యరేవతి, రెడ్‌క్రాస్ తెలంగాణ మాజీచైర్మన్ దేవ ప్రకాష్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీసభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలకు నీటిపాలైన పంటలను మంగళవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ పరిశీలించారు. మంగళవారం రాఘవాపూర్, చాల్కి,చీకూర్తి గ్రామాల్లోని పంటలను ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ చేతిక వచ్చిన పంటలు ఇటీవల కురిసిన వర్షాలకు పాడైనట్లు పేర్కొన్నారు. నీటి పాలైన పంటలను ప్రభుత్వం తరఫున ఎంపి, జిల్లా ఇంచార్జి మంత్రిలు ఏ ఒక్కరు చూసిన పాపాన పోలేదని, రైతులను ఆదుకున్నది లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వంగా పదే పదే చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్షాలకు దెబ్బతిన్న పంటల రైతులకు ఎందుకు ఆదుకోలేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో భారీవర్షాలకు కూలిపోయిన వంతెనలను, రోడ్లకు మరమ్మతులు చేయాలని సూచించారు.కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, నాయకులు సుధాకర్‌రెడ్డి, భూమ్‌రెడ్డి, మొహమ్మద్ అలి అశోక్ యాదవ్, కైరాత్ పటేల్, మోహన్‌రెడ్డి, ఉమేష్ పాటిల్, ఆనంద్, అరుణ్ పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడికి కాటా శ్రీనివాస్‌గౌడ్ శుభాకాంక్షలు



మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్‌గౌడ్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను మంగళవారం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ హైద్రాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సశ్యామ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రవీందర్, పటాన్‌చెరు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, తెల్లాపూర్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అక్రమ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో రామాయంపేట వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు

**రామాయంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మంగళవారం ముదిరాజ్ మహాసభ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు అధ్యక్షతన స్థానిక పెద్దమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఈ నెల 22న నిర్వహించనున్న ఛలో రామాయంపేట కరపత్రం, గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం ఈనెల 22వ తేదీన స్థానిక మెహెర్‌సాయి ఫంక్షన్ హాల్‌లో ఛలో రామాయంపేట కార్యక్రమాన్ని చేపడుతున్నామని పుట్టి రాజు పేర్కొన్నారు. ముదిరాజులను కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి బిసి-డి నుండి ఏలోకి మార్చాలని వారు డిమాండ్ చేశారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం జాతి చైతన్యం చేద్దాం మన బతుకులు మార్చుకుందాం అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల, మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** పట్టణంలోని తిరుమలాపూర్‌లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు. వేద బ్రహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పీటలు ఏర్పాటు చేసుకొని పుసుపు కుంకుమలతో సామూహిక కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల, మాజీ వైస్ ఎంపీపీ కన్నయ్యగారి లక్ష్మీ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



కుంకుమార్చనలు నిర్వహిస్తున్న దృశ్యం



హద్నూర్‌లో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న దృశ్యం



ఝరాసంగంలో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న దృశ్యం



ఐలమ్మకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్



పుల్కల్‌లో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న రజకులు

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు హద్నూర్ తదితర గ్రామాల్లో మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. హద్నూర్‌లో శ్రీసిద్ధివినాయక రజక సంఘ ఆధ్వర్యంలో గంగ్వార్-మెటల్‌కుంట రోడ్డుపక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ చేసిన సేవలను, ధైర్యసాహసాలను ఈ సందర్భంగా పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సిఐ హనుమంతు జక్కుల, శ్రీ సిద్ధివినాయక రజక సంఘం మండల అధ్యక్షులు మల్లికార్జున్, మాజీ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షులు, హద్నూర్ రజక సంఘం బాధ్యులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**ఝరాసంగంలో...**

**ఝరాసంగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఝరాసంగంలోని శ్రీకేతకి రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పిచారు.

కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాటిల్, సిహెచ్.రాజుకుమార్, శ్రీశైలం, దత్తు, హన్మంతు, రాములు, సంతోష్, సంగమేశ్వర్, లక్ష్మణ్, రాజు, నాగన్న, శివ కుమార్, సురేష్, రాజేందర్‌సింగ్ పాల్గొన్నారు.

**రామచంద్రాపురంలో...**

**రామచంద్రాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో బాలవిహార్ పార్కు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ రజకులతో కలిసి మంగళవారం పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఐలాపూర్ ఐలేష్, చాకలి నర్సింహా, చాకలి మల్లేష్, సమయ్య, నర్సింహా, యాదగిరి, ప్రభు, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

**ఉమ్మడి పుల్కల్ మండలంలో...**

**పుల్కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఐలమ్మ విగ్రహాలకు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగమయ్య, పుల్కల్ మండల అధ్యక్షుడు నర్సింలు, గౌరవ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు నాగయ్య, రజక సంఘం నాయకులు వెంకటేశం, భాస్కర్, ప్రసాద్, పాండు, శ్రీశైలం, రాములు, వేణు, శివయ్య, భాగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేట మండలంలో...**

**పాపన్నపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాపన్నపేటలోని నేతాజీ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దారిచూపిన వీరవనిత, రజాకర్లను తరమికొట్టిన ధీరవనిత ఐలమ్మ అని ఎస్ఐ సారా శ్రీనివాస్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి సభ్యులు గురుమూర్తిగైడ్, ఆకుల శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో కొండ రాములు, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, ప్రవీణ్, ప్రసాద్, అబేద్, రజక సంఘం నాయకులు వెంకటేశం, శ్రీకాంత్, కడారి ప్రభు, ఎం.వెంకటేశం, యాదయ్య పాల్గొన్నారు.

**మాసాయిపేటలో...**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రధాత, మహిళా చైతన్యానికి ప్రతీకగా చాకలి ఐలమ్మ నిలిచిందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మాసాయిపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రమానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ది రాములు, మండల రజకులు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

వెల్దుర్తిలోని హనుమాన్ చౌరస్తా వద్ద మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాకలి నగేష్, ముత్యాలు, కుమార్, బాబు, మధు, శ్రీనివాస్, యాదగిరి, బాలేష్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.



పాపన్నపేటలో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న దృశ్యం



మాసాయిపేటలో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న దృశ్యం

## చీడ పీడల పట్ల అప్రమత్తత అవసరం : ఎవో

**రామాయంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** చీడపీడల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి పంటల రక్షణకు చర్యలు చేపట్టాలని రామాయంపేట మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్‌నారాయణ తెలిపారు. గత వారంలో కురిసిన అధిక వర్షాల ప్రభావం వల్ల వాతావరణం చీడపీడలు అధికంగా సోకడానికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో మంగళవారం రామాయంపేట పరిధిలో వరి పంట క్షేత్రాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల ప్రభావంవల్ల వరి పంటలో వివిధ చీడపీడలు సోకే అవకాశం ఉందని ముఖ్యంగా ప్రస్తుతం వరి పంట ఇలకలు వేసే దశలో ఉంది అధిక వర్షాల ప్రభావం వల్ల పొలంలో నిలబడినటువంటి నీటిని మొత్తం తీసివేసి పొలంలో ఆరబెట్టాల్సి ఉంటుందన్నారు. ఎక్కువ నీరు నిలబడి నిలువ ఉండడం వల్ల వేరు వ్యవస్థకు సరైన పోషకాలు అందుకోవని, కాబట్టి పైపాటుగా పోషకాలను పిచికారి చేయాల్సి ఉంటుందన్నారు. రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల పట్ల అప్రమత్తతతో ఉంటూ ఎప్పటికప్పుడు చీడపీడల్ని గమనించి వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తెగులు మరియు పురుగుమందుల పిచికారి చేయాల్సిందిగా ఆయన రైతులకు సూచిండం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రవీణ్, సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ దర్శనం ప్రారంభం

### -9 రోజుల తర్వాత ఆలయంలో అమ్మవారికి పూజలు

**పాపన్నపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** మంజీర వరదలు తగ్గుముఖం పట్టడంతో తొమ్మిది రోజుల తర్వాత ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో పూజలు అందుకుంటోంది. ఆలయం ముందు నుంచి నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ఆలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఆపేసి ఆలయాన్ని మూసేసి ఆలయ ఆవరణలోని రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. మంగళవారం ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారికి ఎరుపు రంగు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## వినాయకుడికి మైనార్టీ వ్యక్తి అన్నదానం

**పాపన్నపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో అడ్డ యూత్ వినాయకుడిని ప్రతిష్టించుకుని ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వినాయకుడి మండపం వద్ద మైనార్టీ సోదరుడు హైమదలి మంగళవారం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గణపతి మండపం వద్ద మైనార్టీ వ్యక్తి అన్నదానం చేయడం ప్రజలు అతడిని అభినందించారు.

## ఫార్మసీ విద్యార్థులకు గీతమ్‌లో ఉత్తేజకర పోటీలు

**పటాన్‌చెరు,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం-2024 పురస్కరించుకొని ఫార్మసీ విద్యార్థుల కోసం ఆకర్షణీయమైన పోటీలను నిర్వహించాలని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ సంకల్పించింది. ఈ పోటీలలో వ్యాసరచన, పోస్టర్ ప్రదర్శన మౌఖిక ప్రదర్శన, క్విజ్ వంటి ఉంటాయని ప్రిన్సిపల్ శివకుమార్ మంగళవారం విడుదల చేసి ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఫార్మసిస్టులు కీలక భూమిక పోషిస్తున్న విషయాన్ని పాఠశాలలను, కళాశాలలు విశ్వవిద్యాలయాలు ఫార్మసి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని డాక్టర్ శివకుమార్ తెలిపారు. వ్యాస రచన పోటీలలో పాల్గొనేవారు ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర, టెలిఫార్మసీ వంటి అంశాలను ఎంపిక చేసుకోవచ్చాన్నారు. సురక్షితమైన ఔషద వినియోగ పద్ధతులు, గ్రామీణ ఆరోగ్యంలో అంతరాన్ని తగ్గించడం, మానసిక ఆరోగ్యానికి ప్రపంచ సహకారంవంటి విషయాలపై పోస్టర్ ప్రదర్శనను రూపొందించవచ్చని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య విధానం, ఇతర సంబంధిత రంగాలలో ఫార్మసిస్టుల నాయకత్వంపై మౌఖిక ప్రదర్శన చెయొచ్చన్నారు. ముగ్గురు లేదా నలుగురు జట్టుగా గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ లో ప్రత్యక్షంగా నిర్వహించే క్విజ్ పోటిలలో పాల్గొనాలని చెప్పాడు. ఆసక్తి గల ఫార్మసీ విద్యార్థులు తమ ఎంట్రీలను ఈ మెయిల్ ద్వారా సంప్రదించాలని, విజేతలకు ఉత్తేజకర బహుమతులు,అవార్డులను ప్రధానం చేస్తామని శివకుమార్ పేర్కొన్నారు.



చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి అనుసరణీయం

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరాలకు అనుసరణీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపైన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి వారి చరిత్రను తెలిపేలా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసుధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రజక సంఘం అధ్యక్షులు మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** టీపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. టీపీటీఎఫ్ సంఘం మాజీ అధ్యక్షుడు రమేష్‌చారీ ఆధ్వర్యంలో 2024-2026 విద్యా సంవత్సరాలకు గాను టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా ఫణింద్ర, ఉపాధ్యక్షులుగా ప్రభు,మంగ, ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్, కార్యదర్శులుగా యాదగిరి, భవాని, జిల్లా కౌన్సిలర్లుగా శ్రీనివాస్‌రెడ్డి, రాములు, అన్నపూర్ణ, శ్రవణ్, అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా శ్రీనివాస్, మల్లిఖార్జున్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా రమేష్ చారి,రజితలను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ లింగ నిపుణురాలు, నాగమణి, కవిత అన్నారు. మంగళవారం సూరారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలను సాధికారిత కేంద్రం సభ్యులచేత అవగాహన కల్పించారు. మత్తుపదార్థాలు,ఫోక్సో చట్టం, బాల్య వివాహలు,సైబర్ నేరాలు వంటి అంశాలపై వారితో చర్చించారు. విద్యార్థులు బయటకు వెళ్లినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, రమేష్, మనిష్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ, జయశ్రీ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట అర్బన్ జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల జర్నలిస్టుల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అర్బన్ మండల కమిటీ అధ్యక్షులుగా రామసాగరం జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కెమ్మసారం శ్రీనివాస్, కోశాధికారిగా బండిపల్లి శ్రీనివాస్‌గౌడ్, అఫీస్ ఇంచార్జిగా భూంపల్లి శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు బైరి సతీష్, బొగ్గుల సంతోష్‌కుమార్, గుజ్జరి అరుణ్‌కుమార్, మరుపల్లి స్వామిగౌడ్, జవ్వాజి మహేష్, పోతరాజు రమేష్, జొంగోని నరేష్‌గౌడ్, అందె అంకుష్ తదితరులు పాల్గొన్నారు.




తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

## అనుమతి లేని వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

### -సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 10, ప్రభాతవార్త: మండలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లపై, ఫాంహౌజ్‌లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన నాగల్‌గిద్ద రెవిన్యూ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ఫామ్ ల్యాండ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. భూములను గుంటల చొప్పున అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం తగదన్నారు. భూముల రిజిస్ట్రేషన్ సందర్భంగా అధికారులు మూడ వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి ఫాంల్యాండ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి, పుప్పాల అశోక్, గణపతి, ఆనంద్, అశోక్ సాగర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని పూజించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలో కొలువుదీరిన పార్వతీదేవి తనయుడు గణపతిని కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీ, ఓల్డ్ ఎంఐజి ఫోర్త్ బ్యాచ్ వారు ఏర్పాటు చేసిన ఏకదంతుడిని కార్పొరేటర్ పూజలు నిర్వహించారు. వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**చౌటకూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడే రామగౌడ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు కైసర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వరకల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, నాయకులు మహిపాల్‌రెడ్డి, గోవర్ధన్, ఈశ్వర్‌గౌడ్, మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు సిఇఓకు ఖాజాఖాన్ వినతి

**కంది, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి దీన్‌దార్‌ఖాన్ సాహెబ్ మజీదు విషయమై మంగళవారం మైనార్టీ నాయకులు ఖాజాఖాన్ వక్ఫ్‌బోర్డు సిఈఓ అసుదుల్లాహను కలుసుకుని వినతిపత్రం అందచేశారు. మజీదు పరిధిలో ఉన్న 104 ఎకరాల విషయమై ఖాజాఖాన్ అసుదుల్లాహతో చర్చించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆహ్మద్ అలీ, షోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** వంజరి సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. రామాయంపేట వంజరి సంఘం అధ్యక్షులు నవాత్ చిన్న శ్రీనివాస్ నేతృత్వంలో, వంజరి సంఘ దాతల సహకారంతో ముద్రించి రామాయంపేట మున్సిపాలిటీ 3వ వార్డులోని అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పలకలు, స్థానిక హరిజనవాడ స్కూల్లో మరియు అమ్మోరు గడ్డ స్కూల్‌తో పాటు వివేకానంద ఆవాస విద్యాలయంలో నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర వంజరి సంఘం కార్యవర్గ సభ్యులు నవాత్ రాజేంద్రప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు నవాత్ నవీన్, సహాయ కార్యదర్శి అముద నరేష్, కార్యవర్గ సభ్యులు నవాత్ ప్రభాకర్, సాంగని బస్వరాజ్, నవాత్ కిరణ్ కుమార్, పటేరి రాము, సర్దె వెంకటేశం, సరిదె రాజు, నవాత్ మహేష్, సాంగని సుధాకర్, కాలేరు ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం

**కొల్చారం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట గ్రామంలోని శివాలయం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంజీరా యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివాలయంలో ఏర్పాటు చేసిన వినాయకునికి పాడెపు వవెంకటేశం, సంధ్య, శ్రీకాంత్, మానస దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాడెపు నారాయణ, వడ్ల సంతోష్, నాగరాజు, శ్రీకాంత్, మచ్చ గోపికుమార్, శివ, నాగరాజు, చిన్నసాయి, దుర్గరాములు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల పేరుతో భూములను గుంజుకోవడం అన్యాయం

### ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు పేరుతో సారవంతమైన భూములను రైతుల నుంచి గుంజుకోవడం ప్రభుత్వానికి తగదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం హెచ్చరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ మహీంద్రా కార్మాగారం ఏర్పాటుకు 352 ఎకరాల భూములను సేకరించగా మిలటరీ బెల్లేట్‌ల కర్మాగారం నిర్మించారన్నారు. ఫార్మా కంపెనీని కోహీర్ మండలంలోని దిగ్వాల్‌లో జాతీర రహదారి పక్కన ఏర్పాటు చేసి ప్రజలకు కాలుష్యాన్ని అందిస్తూ తాగేందుకు నీరు లేక, పంటలు పండక రైతులు, ప్రజలు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బూచినెల్లి గ్రామ శివారులో ఆటోమొబైల్ పార్క్ కొరకు కేవలం 3.5లక్షల ధరతో 314 ఎకరాలను గత 15 సంవత్సరాల క్రితం రైతుల నుంచి చౌకగా తీసుకుని ఆయిల్ కర్మాగారాలుఅని చెప్పి కాలుష్యం వెదజల్లే కర్మాగారాలకు మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో 12625 ఎకరాల భూమిని నిమ్జ్ కొరకు సేకరిస్తున్నారని, ఇంత వరకు ఒక్క కర్మాగారం కూడా నిమ్స్‌ల ఏర్పాటు చేయలేదని విచారం వ్యక్తం చేశారు. న్యాల్‌కల్ మండలంలోని డప్పూర్, వడ్డి, మల్గి గ్రామాల శివారులో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు 2004 ఎకరాల భూముల సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రైతులు ఫార్మా కంపెనీ వద్దని గగ్గోలు పెడుతున్నందున ప్రభుత్వ ఫార్మా కంపెనీ ఏర్పాటును విరమించుకోవాలని హితువు పలకారు. కేంద్ర ప్రభుత్వం 3245 ఎకరాల్లో 2361 కోట్లతో ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీని జహీరాబాద్ ప్రాంతంలో స్థాపిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. పారిశ్రామిక స్మార్ట్ సిటీని చేస్తామంటే రైతుల తరఫున పోరాటాలు చేస్తామని నరోత్తం హెచ్చరించారు.



మాట్లాడుతున్న నరోత్తం